ఎస్‌యూలో జెండాకు వందనం చేస్తున్న వీసీ ఉమేశ్ కుమార్

జిల్లా కోర్టు భవన సముదాయంలో జెండాకు వందనం చేస్తున్న జిల్లా జడ్జి బీ ప్రతిమ, జిల్లా కేంద్ర న్యాయమూర్తులు, బార్ అసోసియేషన్ బాధ్యులు, తదితరులు

అల్ఫోర్స్‌లో గౌరవ వందనం స్వీకరిస్తున్న నరేందర్ రెడ్డి

ఘనంగా గణతంత్ర దినోత్సవం

కమాన్‌చౌరస్తా, జనవరి 26: జిల్లా వ్యాప్తంగా ఆదివారం గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రభుత్వ కార్యాలయాల్లో మువ్వన్నెల పతాకాలు రెపరెపలాడాయి. శాతవాహన విశ్వవిద్యాలయ పరిపాలన భవనం ఎదుట ఉపకులపతి ఆచార్య ఉమేశ్ కుమార్, రిజిస్ట్రార్ ఆచార్య రవికుమార్‌తో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అలాగే, యూనివర్సిటీ కళాశాలల్లో ఆయా కళాశాలల ప్రిన్సిపాళ్లు జెండాను ఆవిష్కరించి, గౌరవ వందనం చేశారు. నగరంలోని అల్ఫోర్స్ విద్యా సంస్థల ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వీ నరేందర్ రెడ్డి కొత్తపల్లిలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. పారమిత విద్యాసంస్థల ఆధ్వర్యంలో విద్యాసంస్థల చైర్మన్ ఈ ప్రసాద్ రావు జెండాను ఆవిష్కరించగా, కార్యక్రమంలో డైరెక్టర్లు ప్రిన్సిపాళ్లు పాల్గొన్నారు. నగరంలోని హనుమాన్ నగర్‌లోని బ్లూబెల్స్ పాఠశాలలో ప్రిన్సిపాల్ జంగ సునీతామనోహర్‌రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. శ్రీచైతన్య విద్యాసంస్థల ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు ఘనంగా జరుగగా, మంకమ్మతోటలోని పీజీ కళాశాల ప్రాంగణంలో విద్యాసంస్థల చైర్మన్ ముద్దసాని రమేశ్ రెడ్డి జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో డైరెక్టర్ నరేందర్ రెడ్డి, డిగ్రీ, పీజీ కళాశాల ప్రిన్సిపాల్ ఎల్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. అద్వైత, వివేకానంద విద్యానికేతన్ విద్యాసంస్థల్లో చైర్మన్ సొగాని కొమురయ్య, డైరెక్టర్ అనుదీప్ జెండా ఆవిష్కరణలో పాల్గొన్నారు. నగరంలోని ఫిలింభవన్‌లో కఫిసా అధ్యక్షుడు పొన్నం రవిచంద్ర జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. సిద్ధార్థ పాఠశాలలో విద్యాసంస్థల అకాడమిక్ డైరెక్టర్ దాసరి శ్రీపాల్ రెడ్డి భగత్‌నగర్, మంకమ్మతోట కేంద్రాల్లో జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

కార్పొరేషన్, జనవరి 26: తీగలగుట్టపల్లిలోని కేసీఆర్ భవన్‌లో ఎమ్మెల్యే గంగుల కమలాకర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జెండాను ఆవిష్కరించి వందనం చేశారు. కార్యక్రమాల్లో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావు, నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్, కొత్తపల్లి మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు, కార్పొరేటర్లు బండారి వేణు, గందె మాధవి, గుగ్గిళ్ల జయశ్రీ, నందెల్లి రమ, మర్రి భవన, వాల రమణారావు, తోట రాములు, నాయకులు మేచినేని అశోక్‌రావు, తోట మధు తదితరులు పాల్గొన్నారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో నగర కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్ జాతీయ పతాకావిష్కరణ చేశారు. కార్యక్రమంలో మేయర్ సునీల్‌రావు, కార్పొరేటర్లు, అధికారులు పాల్గొన్నారు.

తీగలగుట్టపల్లి కేసీఆర్ భవన్‌లో జెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే గంగుల కమలాకర్

విద్యుత్ కార్యాలయంలో జాతీయ పతాకానికి గౌరవ వందనం చేస్తున్న ఎస్ఈ, అధికారులు

కోర్టుచౌరస్తా, జనవరి 26: జిల్లా కోర్టు భవన సముదాయంలో జిల్లా జడ్జి బీ ప్రతిమ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా కేంద్ర న్యాయమూర్తులు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పీవీ రాజ్ కుమార్, ప్రధాన కార్యదర్శి బేతి మహేందర్ రెడ్డి, డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ శరత్, గవర్నమెంట్ ప్లీడర్ శ్రీనివాస్, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, సీనియర్, జూనియర్ న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

కలెక్టర్ నుంచి ప్రశంసా పత్రం అందుకుంటున్న డాక్టర్ సుహాసిని

ఉత్తమ ఉద్యోగిగా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకుంటున్న టైపిస్ట్ రమాదేవి

విద్యానగర్, జనవరి 26: జిల్లా కేంద్రంలోని గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్(జీజీహెచ్)లో జాతీయ జెండాను సూపరింటెండెంట్ డాక్టర్ వీరారెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆర్ఎంవో డాక్టర్ నవీన, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు. స్థానిక ఐఎంఏ హాల్‌లో జాతీయ జెండాను జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎనమల్ల నరేశ్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో కార్యదర్శి డాక్టర్ నవీన్ కుమార్, కోశాధికారి డాక్టర్ సీహెచ్ విజయ్‌కుమార్, సీనియర్ వైద్యులు డాక్టర్ భాగ్యరెడ్డి, డాక్టర్ జగన్‌మోహన్‌రావు, డాక్టర్ బీఎన్ రావు, డాక్టర్ శ్రీధర్‌రావు, డాక్టర్ రాజేశ్వర్, డాక్టర్ రమణాచారి, డాక్టర్ అలీమ్, డాక్టర్ పొలాస రాంకిరణ్, డాక్టర్ మోహన్‌రెడ్డి, డాక్టర్ శ్రీలత, డాక్టర్ శేషశైలజ, డాక్టర్ చైతన్యరెడ్డి, డాక్టర్ సుమన్, డాక్టర్ మల్లికార్జున్, డాక్టర్ రాజేందర్, డాక్టర్ విజయ్‌మోహన్‌రెడ్డి, డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ రవికాంత్, డాక్టర్ మహేందర్, డాక్టర్ రత్నాకర్, డాక్టర్ నీలిమా తదితరులు పాల్గొన్నారు. కరీంనగర్ మెడికవర్ దవాఖానలో హాస్పిటల్ కార్డియాథొరాసిక్ సర్జన్ డాక్టర్ రాజేంద్రప్రసాద్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. హాస్పిటల్ సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో డాక్టర్ కిరణ్ కుమార్, డాక్టర్ ఉపేందర్ రెడ్డి, డాక్టర్ వినయ్ కుమార్, డాక్టర్ రవి మల్లారెడ్డి, డాక్టర్ విష్ణు వర్ధన్ రెడ్డి, కోట కరుణాకర్, ఈశ్వర్, సాయి చరణ్ పాల్గొన్నారు.

ముకరంపుర, జనవరి 26: ఎన్పీడీసీఎల్ కరీంనగర్ సర్కిల్ కార్యాలయంలో ఎస్ఈ రమేశ్ బాబు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. కార్యక్రమంలో డీఈలు కే ఉపేందర్, చంద్రమౌళి, రాజం, ఎం తిరుపతి, కే కాళిదాసు, రమణారెడ్డి, ఎస్ఏవో వీ రాజేంద్రప్రసాద్, పీవో బీ చంద్రయ్య, ఏడీఈలు, ఏఈలు, యూనియన్లు, అసోసియేషన్ల నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

రాంనగర్, జనవరి 26: జిల్లా జైలులో పర్యవేక్షణాధికారి కే శ్రీనివాస్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జైలు వైద్య అధికారి వేణుగోపాల్, జైలర్స్ శ్రీనివాస్, రమేశ్, డిప్యూటీ జైలర్స్, శ్రీనివాస్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, రమేశ్ నాయక్, మినిస్టీరియల్, మెడికల్, గార్డింగ్ సిబ్బంది, ఖైదీలు, మహిళా ఖైదీలు పాల్గొన్నారు.

తెలంగాణచౌక్, జనవరి 26: నగరంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో ఈడీ ఖుస్రోషాఖాన్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అలాగే అంబేద్కర్ విగ్రహం వద్ద తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు సముద్రాల అజయ్‌కుమార్, తెలంగాణ భవన నిర్మాణ సంఘంలో సంఘం జిల్లా అధ్యక్షుడు బొంకూరి రాములు, తీగలగుట్టపల్లిలోని నాయీబ్రాహ్మణ కళ్యాణ మండపంలో సంఘం జిల్లా అధ్యక్షుడు నీలం మొండయ్య, ఉజ్వల పార్కు సమీపంలోని నాయీబ్రాహ్మణ విద్యార్థి వసతి గృహంలో తెలంగాణ నాయీబ్రాహ్మణ సేవా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల సంపత్, వావిలాలపల్లిలోని నాయీబ్రాహ్మణ సంఘ కార్యాలయంలో నగర ప్రధాన కార్యదర్శి కంది వెంకటేశ్, సీపీఐ కార్యాలయంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి, నగరంలోని రైతు ప్రజా సంఘాల జాతీయ సంఘం కార్యాలయంలో సంఘం జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు, ఆర్ఎస్ఎస్ కార్యాలయంలో, మాధవ నిలయంలో మాధవ సేవా సమితి అధ్యక్షుడు ఎల్లంకి హనుమంతరావు, కురుమ సంఘ కార్యాలయంలో సంఘ జిల్లా అడ్‌హక్ కమిటీ అధ్యక్షుడు కడారి అయిలయ్య జెండాను ఆవిష్కరించారు.

హౌసింగ్‌బోర్డుకాలనీ, జనవరి 26: జిల్లా కేంద్రంలోని కరీంనగర్ కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ ఆవరణలో చైర్మన్ గడ్డం విలాస్‌రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. హుస్సేనీపురలో జాతీయ పతాకాన్ని గాంధీ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ జిల్లా అధ్యక్షుడు తాటికొండ భాస్కర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శాసనమండలి మాజీ సభ్యుడు నారదాసు లక్ష్మణరావు తదితరులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో గాంధీ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ రాష్ట్ర అధ్యక్షుడు జోగినపల్లి రఘునందన్ రావు, గాంధీ క్లబ్ కార్యదర్శి తాడ వీరారెడ్డి, గంజి స్వరాజ్ బాబు, గజవాడ ఆంజనేయులు, ఆడెపు కమలాకర్ పాల్గొన్నారు.

కొత్తపల్లి, జనవరి 26 : బొమ్మకల్‌లోని ఎల్ పీఎల్ మైదానంలో జరుగుతున్న లక్ష్ ప్రీమియర్ లీగ్ సెమీ ఫైనల్స్‌కు ఆదివారం హాజరైన కరీంనగర్ శాసనసభ్యుడు గంగుల కమలాకర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కరీంనగర్‌లో క్రికెట్ స్టేడియం ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు, ఎమ్మెల్సీ అభ్యర్థి ముస్తాక్ అలీ తదితరులు పాల్గొన్నారు.

ప్రశంసా పత్రాలు అందుకున్న వైద్య సిబ్బందితో సూపరింటెండెంట్ జీ వీరారెడ్డి

పోలీస్ పరేడ్ మైదానంలో..

కలెక్టరేట్, జనవరి 26 : కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ పమేలా సత్పతి, కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ లక్ష్మీకిరణ్, జిల్లా పరిషత్ కార్యాలయంలో సీఈవో పవన్‌కుమార్, జిల్లా సంక్షేమ శాఖ కార్యాలయంలో డీడబ్ల్యూవో కె.సబిత జాతీయ జెండా ఆవిష్కరించారు. అంతకుముందు కలెక్టర్, అదనపు కలెక్టర్ పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం పోలీస్ పరేడ్ మైదానంలో జరిగిన వేడుకల్లో పలు ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు. కలెక్టర్ జాతీయ జెండా ఆవిష్కరించిన అనంతరం మువ్వన్నెల రంగుల బెలూన్లను కేంద్ర మంత్రి బండి సంజయ్ ఎగరేశారు. జిల్లాలోని పలువురు స్వాతంత్ర్య సమరయోధులను మంత్రి సంజయ్, కలెక్టర్ పమేలా సత్పతి, ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనారాయణ, మేడిపల్లి సత్యం, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశంతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు పూలదండలు వేసి, శాలువాలు కప్పి సన్మానించారు. పలు ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో పరేడ్ మైదానంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను కుటుంబ సభ్యులతో కలిసి కలెక్టర్, ఇతర ఉన్నతాధికారులు సందర్శించారు. జిల్లాలోని స్వశక్తి సంఘాలకు, సీతారామచంద్ర జిల్లా సమాఖ్యకు కలిపి రూ.75కోట్ల ఒక లక్ష రుణాన్ని చెక్కుల రూపంలో పంపిణీ చేశారు. అంతకుముందు పలు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆహూతులను ఆకట్టుకున్నాయి.

ఉత్తమ సేవలకు ప్రశంసలు

జిల్లాలోని పలు ప్రభుత్వ శాఖల్లో విధులు నిర్వహిస్తూ, అంకితభావంతో సేవలందించిన పలువురు అధికారులు, ఉద్యోగులకు కలెక్టర్ పమేలా సత్పతి ప్రశంసాపత్రాలు అందజేసి, పేరు పేరునా అభినందించారు. మొత్తం 240 మందికి పైగా అధికారులు, ఉద్యోగులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, సేవారంగాల్లోని ప్రముఖులు కూడా ప్రశంసా పత్రాలు అందుకున్నవారిలో ఉన్నారు.

వాడవాడలా మువ్వన్నెల రెపరెపలు

రామడుగు మండల కేంద్రంలోని సింగిల్‌విండో కార్యాలయంలో త్రివర్ణ పతాకానికి వందనం చేస్తున్న చైర్మన్ వీర్ల వెంకటేశ్వరరావు

హుజూరాబాద్ టౌన్, జనవరి 26: హుజూరాబాద్ కోర్టు భవన సముదాయంలో సీనియర్ సివిల్ జడ్జి కిరణ్‌కుమార్, న్యాయమూర్తులు పాలడుగు అలేఖ్య, స్వాతి, ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో రమేశ్ బాబు, ఏసీపీ కార్యాలయంలో ఏసీపీ శ్రీనివాస్ జీ, మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ సల్వాది సమ్మయ్య, డిప్యూటీ డీఎంహెచ్‌వో కార్యాలయంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ చందు జాతీయ జెండాను ఆవిష్కరించారు. మున్సిపల్ కార్యాలయంలో ఇటీవల కొనుగోలు చేసిన ఎనిమిది పారిశుధ్య ఆటో ట్రాలీలను మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక, వైస్ చైర్‌పర్సన్ కొలిపాక నిర్మల, కౌన్సిలర్లు ప్రారంభించారు.

హుజూరాబాద్ రూరల్, జనవరి 26: పట్టణంలోని తహసీల్, మండల ప్రజాపరిషత్ కార్యాలయాల్లో తహసీల్దార్ కనకయ్య, ఎంపీడీవో సునీత, గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో కార్యదర్శులు. సింగిల్ విండో, పొదుపు సంఘాల్లో అధ్యక్షులు, సింగాపూర్ కిట్స్, వీఎస్ఆర్ డిగ్రీ కళాశాలల్లో ప్రిన్సిపాల్స్ ఈశ్వరయ్య, హనుమకుమార్, ఏకశీల సీబీఎస్ఈ పాఠశాలలో ప్రిన్సిపాల్ దినేశ్‌రెడ్డి జెండాను ఆవిష్కరించారు.

జమ్మికుంట, జనవరి 26: పట్టణ పోలీస్ స్టేషన్‌లో సీఐ రవి, మున్సిపల్‌లో కమిషనర్ ఎండీ ఆయాజ్, తహసీల్‌లో తహసీల్దార్ రమేశ్‌బాబు, మండల పరిషత్ కార్యాలయంలో ఇన్‌చార్జి ఎంపీడీవో వెంకటేశ్వర్లు(ఎంపీవో), మార్కెట్‌లో కార్యదర్శి మల్లేశం, వ్యవసాయశాఖ కార్యాలయంలో ఏవో ఖాదర్‌హుస్సేన్, డిగ్రీ, పీజీ కళాశాలలో డాక్టర్ రమేశ్‌బాబు, పీఏసీఎస్‌లో సంపత్, తెలంగాణ చౌక్ వద్ద మున్సిపల్ చైర్మన్ రాజేశ్వర్‌రావు జెండాను ఆవిష్కరించారు.

ఇల్లందకుంట, జనవరి 26: తహసీల్ కార్యాలయంలో తహసీల్దార్ రాణి, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో పుల్లయ్య, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ రాజ్‌కుమార్, శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో ఈవో సుధాకర్, ఏవో కార్యాలయంలో ఏవో సూర్యనారాయణ జాతీయ జెండాను ఆవిష్కరించారు.

సైదాపూర్, జనవరి 26: మండలకేంద్రంలోని తహసీల్ కార్యాలయంలో తహసీల్దార్ మంజుల, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో యాదగిరి, ఎంఆర్‌సీలో ఎంఈవో శ్రీనివాస్‌రెడ్డి, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ తిరుపతి, వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో మార్కెట్ కమిటీ చైర్మన్ దొంత సుధాకర్, వెన్నంపల్లి సింగిల్‌విండో వద్ద వెన్నంపల్లి సింగిల్‌విండో చైర్మన్ బిల్ల వెంకటరెడ్డి, వెన్కేపల్లి సింగిల్‌విండో వద్ద సింగిల్‌విండో చైర్మన్ కొత్త తిరుపతిరెడ్డి, బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సోమారపు రాజయ్య జెండాను ఆవిష్కరించారు.

వీణవంక, జనవరి 27: తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో శ్రీధర్, సొసైటీలో చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి, ఎంఆర్‌సీలో ఎంఈవో శోభారాణి, పీఎస్‌లో ఎస్ఐ తిరుపతి, ఐకేపీలో కొమురయ్య జెండాను ఆవిష్కరించారు. బేతిగల్ గ్రామంలో మాజీ ఎంపీటీసీ ప్రేమలత-రవీందర్‌రావు ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు బెల్ (గంట)ను, ప్రైమరీ పాఠశాల విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు.

మానకొండూర్, జనవరి 26: మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో మాజీ జడ్పీటీసీ, పార్టీ మండలాధ్యక్షుడు తాళ్లపెల్లి శేఖర్‌గౌడ్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో వీవీ వరలక్ష్మి, వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఏఎంసీ చైర్మన్ మర్రి ఓదెలు, స్థానిక పోలీస్ స్టేషన్‌లో సీఐ లక్ష్మీనారాయణ, మానకొండూర్ సింగిల్‌విండో కార్యాలయంలో చైర్మన్ నల్ల గోవిందరెడ్డి, చాణక్య ఇంగ్లిష్ మీడియం స్కూల్‌లో కరస్పాండెంట్ ఆడెపు రవీందర్, ఎన్‌జీపీఎస్‌వో స్వచ్ఛంద సంస్థ కార్యాలయంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు బొడ్డుల శ్రవణ్ జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు.

మానకొండూర్ రూరల్, జనవరి 26: తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ బండి రాజేశ్వరి జెండాను ఆవిష్కరించారు.

శంకరపట్నం, జనవరి 26: తహసీల్ కార్యాలయంలో తహసీల్దార్ భాస్కర్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో కృష్ణ ప్రసాద్, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ రవి, బీఆర్ఎస్ కార్యాలయంలో పార్టీ నాయకులు జెండాను ఆవిష్కరించారు.

చిగురుమామిడి, జనవరి 26: రెవెన్యూ కార్యాలయం వద్ద తహసీల్దార్ రమేశ్, మండల పరిషత్ వద్ద ఎంపీడీవో మధుసూదన్, సింగిల్ విండో కార్యాలయం వద్ద చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి, కేడీసీసీ బ్యాంకు కార్యాలయం వద్ద బ్యాంకు మేనేజర్ గూడూరి అనిత, సెర్ప్ కార్యాలయం వద్ద ఏపీఎం సంపత్, ఎమ్మార్సీ కార్యాలయం వద్ద ఎంఈవో పావని, కస్తూర్బా పాఠశాల వద్ద ఎస్‌వో సుజాత, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్సై బండి రాజేశ్, ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ సంపత్, బీఆర్ఎస్ మండల కార్యాలయం వద్ద అధ్యక్షుడు మామిడి అంజయ్య, రేకొండ జీపీ కార్యాలయం వద్ద పంచాయతీ కార్యదర్శుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు అజయ్ కుమార్, చిగురుమామిడి డార్విన్ స్కూల్ వద్ద కరస్పాండెంట్ సమ్మిరెడ్డి, బొమ్మనపల్లి విస్డమ్ స్కూల్ వద్ద కరస్పాండెంట్ సంపత్, ఇందుర్తి ఆక్స్‌ఫోర్డ్ స్కూల్‌లో కరస్పాండెంట్ సమ్మయ్య జెండా విష్కరించారు.

తిమ్మాపూర్, జనవరి 26: ఎల్ఎండీలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ జెండా ఆవిష్కరించి వందనం చేశారు.

చొప్పదండి, జనవరి 26: చొప్పదండి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం స్థానిక నాయకులతో కలిసి జెండా ఆవిష్కరించారు. తెలంగాణ చౌరస్తా వద్ద బీఆర్ఎస్ నాయకులు మువ్వన్నెల పతాకావిష్కరణ చేశారు.

రామడుగు, జనవరి 26 : మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో చైర్మన్ వీర్ల వెంకటేశ్వరరావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. తహసీల్దార్ కార్యాలయంపై తహసీల్దార్ వెంకటలక్ష్మి, మండల పరిషత్ కార్యాలయంపై ఎంపీడీవో రాజేశ్వరి, మండల విద్యావనరుల కేంద్రంలో ఎంఈవో అంబటి వేణుకుమార్, మండల వ్యవసాయ కేంద్రంలో త్రివేదిక, గోపాల్‌రావుపేట వ్యవసాయ మార్కెట్‌లో చైర్‌పర్సన్ బొమ్మరవేణి తిరుమల, గుండి పీహెచ్‌సీలో డా.గ్రీష్మాన్యా, రామడుగు పీహెచ్‌సీలో డా.రమేశ్, మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు గంట్ల జితేందర్‌రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. వెలిచాల తెలంగాణతల్లి విగ్రహం కూడలిలో మాజీ సర్పంచ్ వీర్ల సరోజన, గోపాల్‌రావుపేట ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు, ఎంఈవో వేణుకుమార్ జెండాను ఆవిష్కరించి వందనం సమర్పించారు. గోపాల్‌రావుపేట బస్టాండ్ కూడలిలో నేచర్ యూత్‌క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారీ జెండాను స్థానిక లయన్స్‌క్లబ్ గవర్నర్ మోర భద్రేశం ఆవిష్కరించారు.

గంగాధర: బూరుగుపల్లిలో జాతీయ జెండాను ఆవిష్కరించి, గౌరవ వందనం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

గంగాధర, జనవరి 26: బూరుగుపల్లిలో మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. గంగాధర సింగిల్ విండో చైర్మన్ దూలం బాలాగౌడ్, కురిక్యాల సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తిర్మల్‌రావు, ఎంపీడీవో రాము, సీడీపీవో కస్తూరి, తహసీల్దార్ అనుపమ, ఎస్సై నరేందర్‌రెడ్డి, సబ్‌రిస్ట్రార్ అబ్జల్‌నూర్‌ఖాన్, ఎంఈవో ప్రభాకర్‌రావు, ఏవో శ్రీనివాస్, ఏపీఎం పవన్ వారి వారి కార్యాలయాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు.

కొత్తపల్లి, జనవరి 26: కొత్తపల్లి మండల పరిషత్ కార్యాలయం, తహసీల్ కార్యాలయం, జిల్లా కేంద్ర గ్రంథాలయం, టీవీన్జీవో భవన్, వాణీనికేతన్ ఉన్నత పాఠశాల, సెయింట్ జార్జ్ ఇంటర్నేషనల్ పాఠశాల, మానేరు విద్యా సంస్థలు, కొత్తపల్లి మున్సిపల్ కార్యాలయంలో గణతంత్ర వేడుకలను నిర్వహించారు.

కరీంనగర్ రూరల్, జనవరి 26: కరీంనగర్ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో సంజీవరావు ఆధ్వర్యంలో ఆర్డీవో కె మహేశ్వర్ జాతీయ జెండాను ఎగురవేశారు. కరీంనగర్ రూరల్ తహసీల్ కార్యాలయంలో జాతీయ జెండాను తహసీల్దార్ రాజు ఆవిష్కరించారు. బొమ్మకల్ గ్రామంలోని బిర్లా ఇంటర్నేషన్ ఓపెన్ మెండ్ పాఠశాలలో ప్రిన్సిపాల్ బబితా విశ్వనాథన్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కరీంనగర్ వ్యవసాయ సహకార సంఘం ఆవరణలో సంఘం అధ్యక్షుడు పెండ్యాల శ్యాంసుందర్ రెడ్డి, తీగలగుట్టపల్లిలో ప్రధాన రహదారి పైన కరీంనగర్ సింగిల్ విండో డైరెక్టర్ మూల వెంకటరవీందర్ రెడ్డి జాతీయజెండాను ఆవిష్కరించారు. నగునూర్‌లోని ఎస్సీఆర్ ఉన్నత పాఠశాలలో చైర్మన్ డాక్టర్ ఎం మోహన్‌రెడ్డి జాతీయజెండా ఆవిష్కరించారు.

మాజీ సర్పంచ్‌కు వీర్ల పరామర్శ

గంగాధర, జనవరి 26: కాసారం గ్రామ తాజా మాజీ సర్పంచ్ వేముల దామోదర్ తండ్రి నర్సింగం ఇటీవల మృతి చెందగా, ఆదివారం బాధిత కుటుంబాన్ని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు, రామడుగు సింగిల్ విండో చైర్మన్ వీర్ల వెంకటేశ్వర్ రావు పరామర్శించారు. నర్సింగం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఇక్కడ గంగధర సింగిల్ విండో చైర్మన్ దూలం బాలాగౌడ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సాగి మహిపాల్‌రావు, బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు మేచినేని నవీన్‌రావు, నాయకులు ఆకుల మధుసూదన్, బెజ్జెంకి కళ్యాణ్, వడ్లూరి ఆదిమల్లు, గడ్డం స్వామి, విలాసాగరం గంగయ్య, గంగాధర సంపత్, ఇరుగురాల రవి, మామిడిపెల్లి అఖిల్ తదితరులు ఉన్నారు.

అల్ఫోర్స్ మహిళా డిగ్రీ కళాశాలలో రక్తదాన శిబిరం

రక్తదానం చేస్తున్న నరేందర్ రెడ్డి తదితరులు

కమాన్‌చౌరస్తా, జనవరి 26 : జిల్లా కేంద్రంలోని అల్ఫోర్స్ ఉమెన్స్ డిగ్రీ, పీజీ కళాశాలలో గణతంత్ర వేడుకల్లో భాగంగా అల్ఫోర్స్ లియో క్లబ్, అల్ఫోర్స్ జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. కళాశాల కరస్పాండెంట్ వీ రవీందర్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఈ రక్తదాన శిబిరానికి వీ నరేందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఇక్కడ నరేందర్ రెడ్డితో పాటు వలంటీర్లు, అధ్యాపకులు, కాలనీ వాసులు 50 మంది రక్త దానం చేశారు. కార్యక్రమంలో ఆరోగ్య శ్రీ కోఆర్డినేటర్ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ గోలి శ్రీనివాస్, అధ్యాపకులు బీ అనిల్, రజిత, సూర్య నగర్ కాలనీవాసులు పాల్గొన్నారు.

మన్నెంపల్లిలో క్రికెట్ టోర్నీ ప్రారంభం

తిమ్మాపూర్ రూరల్, జనవరి 26: మన్నెంపల్లిలో మాజీ ఉపసర్పంచ్ పొన్నం అనిల్ గౌడ్ ఆధ్వర్యంలో పొన్నం చంద్రయ్య గౌడ్ జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన నియోజకవర్గస్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను ఆదివారం బీఆర్ఎస